www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు: 08 వెల : రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

published from : Karimnagar, circulated to : Hyderabad, Karim nagar, Warangal, Khammam, Nalgonda, Mahabub nagar
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 148 | ఆదివారం | 10.11.2024

## డిసెంబర్ 9 లోపు రైతు రుణమాఫీ చేస్తాం

చేనేతకు పెండింగులో ఉన్న నిధులను త్వరలోనే మంజూరు చేస్తాం
రైతులు తేమ లేకుండా ధాన్యం.. పత్తిని తీసుకురావాలి
ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
యాదాద్రి జిల్లాలో సహకార సంఘం భవనం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

02





02

## ఫిల్మ్ నగర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు

ఫిల్మ్ నగర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు
జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆక్రమణలను తొలగించిన హైడ్రా
రోడ్డు ఆక్రమించి నిర్మించిన కట్టడంపై స్థానికుల ఫిర్యాదు
లేఅవుట్ ను పరిశీలించి.. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు నిర్ధారణ

## మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే..

తాము మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ బండారం బయటపెడతాం
ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్ బయటకు రాలేదు
కేంద్ర మంత్రి బండి సంజయ్



02

# తాము ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది

## చాన్నాళ్ల తర్వాత గొంతుక వినిపించిన కేసీఆర్

## తమకు కూడా తిట్టడం వచ్చన్న బీఆర్ఎస్ చీఫ్

## మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో :**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చాన్నాళ్ల తర్వాత తన గొంతుక వినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైనశైలిలో ధ్వజమెత్తారు. ఇవాళ సిద్ధిపేటలో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు జరిగాయి. పలువురు నేతలకు పార్టీలోకి స్వాగతం పలికిన కేసీఆర్... ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాము ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచాయని, ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలని స్పష్టం చేశారు. మాకు కూడా తిట్టడం వచ్చు... రౌడీ పంచాయితీలు చేయడం మాకు కూడా తెలుసు... అధికారం ఇచ్చింది తిట్టడానికి కాదు... ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికి అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. 'మేం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువ హామీలు అడగకుండానే అమలు చేశాం. చేయలేనివి కూడా చేస్తామని చెప్పడం మాకు రాదు, తెలియదు. మాకు మాట్లాడడం రాదనుకున్నారా... ఇవాళ మొదలు పెడితే రేపటి వరకు మాట్లాడతా. ప్రజలను కాపాడాల్సింది పోయి భయపెడతారా? అధికారంలోకి రాగానే వాడ్ని లోపలెయ్యాలి, వీడ్ని లోపలెయ్యాలి అని ఆలోచిస్తారా? అరెస్టులకు భయపడేది లేదు. ప్రజలు మీకు అధికారం ఇచ్చింది బాధ్యతాయుతంగా ప్రజలకు సేవ చేయాలి. ప్రజలు అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి. బీఆర్ఎస్ శ్రేణులు కంగారు పడాల్సిన పనిలేదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. ట్రెండ్ చూస్తే.. ప్రజలు బీఆర్ఎస్ పై విశ్వాసంతో ఉన్నారన్న విషయం అర్థమవుతోంది' అంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు.

## దళితబంధు అడిగితే... దాడి చేస్తారా ?

**కౌశిక్ రెడ్డి బాధ్యత ప్రభుత్వానిదే**

దళితబంధు నిధులు విడుదల చేయాలంటూ పాడి కౌశిక్ రెడ్డి ధర్నా
పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు
మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సీరియస్

02





## రేవంత్ రెడ్డి.. మూసీ పేరుతో డ్రామాలొద్దు

సీఎం చేయాల్సింది మూసీ యాత్ర కాదు..
కళ్లల్లో పర్యటించాలి
యాదాద్రి జిల్లాలో పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్న కేంద్రమంత్రి



02

## సీఎం ఒకరి చావును కోరుకుంటారా?

రేవంత్ మాట్లాడుతుంటే టీవీలు బంద్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది
తెలంగాణ ప్రదాత కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు శోచనీయం
సభ్య సమాజానికి సీఎం ఏం సందేశం ఇస్తున్నారు
మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి



02

# దళితబంధు అడిగితే... దాడి చేస్తారా ?





- కౌశిక్ రెడ్డి బాధ్యత ప్రభుత్వానిదే
- దళితబంధు నిధులు విడుదల చేయాలంటూ పాడి కౌశిక్ రెడ్డి ధర్నా
- పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు
- మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సీరియస్

**ప్రజానావ, ఖైరతాబాద్:**

హుజూరాబాద్ చౌరస్తాలో అంబేడ్కర్ సాక్షిగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని ఖండిస్తున్నానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసిన తప్పా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజాపాలన కాదు... రేవంత్ మార్క్ రాక్షస పాలన... కాంగ్రెస్ మార్క్ నిరంకుశ పాలన... ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. మరోవైపు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్ చేశారు. ఘటన జరిగిన తీరు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**ఏం జరిగింది...?**

దళితబంధు రెండో విడత నిధులు విడుదల చేయాలంటూ కౌశిక్ రెడ్డి హుజూరాబాద్‌లో ధర్నా చేశారు. దళిత కుటుంబాలతో కలిసి ఆయన ధర్నాకు దిగడంతో... పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇది ఉద్రిక్తంగా మారింది. ఓ దళిత మహిళ స్వల్పంగా గాయపడింది. హుజూరాబాద్ చౌరస్తాలో ధర్నా చేయడంతో వరంగల్‌కరీంనగర్ హైవేపై వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అయితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉందని కౌశిక్ రెడ్డి చెప్పడంతో పోలీసులు అతనిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని ధర్నా చేస్తుంటే పోలీసులు తనతో పాటు, ధర్నా చేస్తున్న వారిని తీవ్రంగా కొట్టారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు.

### దళితబంధు అడిగితే దాడి చేస్తారా?: కేటీఆర్

దళితబంధు అడిగితే ఎమ్మెల్యేపై దాడి చేస్తారా? అని కేటీఆర్ మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా? అని నిలదీశారు. పోలీసులు ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకే పని చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక పోలీసులకు తప్పకుండా వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారని విమర్శించారు. అందుకే గతంలో అరికెపూడి గాంధీతో దాడి చేయించే ప్రయత్నం చేశారన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న ఎమ్మెల్యేపై సీఎం దాడి చేయించాడని ధ్వజమెత్తారు. ఇంతటి పిరికి ప్రభుత్వాన్ని తాము ఎప్పుడూ చూడలేదన్నారు. కౌశిక్ రెడ్డిపై దాడిని ఆయన ఖండించారు.

# సీఎం ఒకరి చావును కోరుకుంటారా?

## రేవంత్ మాట్లాడుతుంటే టీవీలు బంద్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది
## తెలంగాణ ప్రదాత కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు శోచనీయం
## సభ్య సమాజానికి సీఎం ఏం సందేశం ఇస్తున్నారు
## మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి

**ప్రజానావ, ఖైరతాబాద్:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరి చావును కోరుకోవడం ఎంత వరకు సమంజసమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. నిన్న మూసీ పునరుద్ధరణ యాత్ర సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే టీవీలు బంద్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రదాత కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు శోచనీయమన్నారు. సభ్య సమాజానికి సీఎం ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలని నిలదీశారు. తన పుట్టినరోజు నాడు కూడా సీఎం... కేసీఆర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోయాడని విమర్శించారు. దీనిని బట్టే కేసీఆర్ అంటే ఎంత భయమో తెలుస్తోందన్నారు.

# రేవంత్ రెడ్డి.. మూసీ పేరుతో డ్రామాలొద్దు

- సీఎం చేయాల్సింది మూసీ యాత్ర కాదు.. కల్లాల్లో పర్యటించాలి
- యాదాద్రి జిల్లాలో పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్న కేంద్రమంత్రి



**ప్రజానావ, హైదరాబాద్:** యాదాద్రి జిల్లాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం పర్యటించారు. పోచంపల్లి మండలం గౌస్ కొండ, రేవనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి.. కొనుగోలు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కిషన్ రెడ్డికి తమ సమస్యలు చెప్పుకున్నారు. కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతుంది.. హమాలీల కొరత ఉంది.. ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించడం లేదు.. బస్తాలు, తర్పలిన్, సూతిల్ కూడా లేవని కిషన్ రెడ్డికి రైతులు చెప్పారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రం అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది.. ధాన్యం కొనుగోలు చేసినందుకు.. రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్ ఇస్తున్నాం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రైతులకు చెప్పారు.

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ తన పర్యటనకు రాకపోవంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన టూర్‌కు ఎందుకు రాలేదని కలెక్టర్‌ను కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు ఎందుకు ఆలస్యం అవుతుందని, త్వరగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం.. రేవనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కిషన్ రెడ్డి మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అధికార కాంగ్రెస్ గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు. రైతు డిక్లరేషన్ హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. 500 వందల బోనస్.. ఓ బోగస్.. బోనస్ విషయంలో రైతులకు భరోసా లేదన్నారు. 11 నెలలు గడుస్తున్నా రైతు రుణ మాఫీ కాలేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

మూసీ ప్రక్షాళనపై ప్రభుత్వమే గందరగోళంలో ఉంది.. మూసీ యాత్ర కాదు సీఎం చేయాల్సింది.. కల్లాల్లో పర్యటించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గతంలో కేసీఆర్.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. పలు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో హామీలు అమలు చేశామని కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తుంది.. తెలంగాణలో ఏం సాధించారని మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో చేస్తున్నారని సీఎంపై విమర్శలు గుప్పించారు. నిన్నటి సభలో ముఖ్యమంత్రి భాషా సరిగ్గా లేదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుంది.. 93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రం కొనుగోలు చేస్తుంది.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కూడా రైతులకు న్యాయం చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీకి నాయకత్వ లక్షణాలు, చిత్త శుద్ధి ఉంటే.. తెలంగాణలో రైతు కల్లాలోకి రావాలన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ఆ గ్రామాలు దూరం

- నిర్మల్ జిల్లాలో సర్వేకు దూరంగా ఉన్న గుండంపల్లి.. దిలావార్పూర్ గ్రామాలు
- ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న గ్రామస్తులు
- ఇప్పటికే సర్వేకు సహకరించబోమని అధికారులకు వినతి పత్రాలు
- బహిష్కరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరిక

**ప్రజానావ, నిర్మల్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేపై వివిధ శాఖల అధికారులతో చర్చించడం జరిగిందని.. ఈ సర్వే పూర్తిగా ప్రభుత్వపరంగా చేపడుతున్నదని.. సర్వే ఆధారంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయబడతాయని అన్నారు. కావున ఈ సర్వేలో ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కొన్ని గ్రామాలలో సర్వేను బహిష్కరించడం సరికాదని.. జిల్లాలో వివిధ కారణాలతో సర్వేను బహిష్కరించిన, అడ్డుకునే ప్రయత్నం చేసిన సంబంధిత వారిపై చర్యలు కఠిన ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వే ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని.. సర్వే పై ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా ప్రజలందరూ సర్వేలో తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. సర్వే నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వానికి వివిధ వర్గాల వారు అభినందనలు తెలియజేస్తూ ఈ సర్వేను తొందరగా పూర్తి చేయాలని కోరుతున్నారని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే హౌస్ లిస్టింగ్ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. సర్వేపై ఎటువంటి సందేహాలున్నా క్షేత్ర స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దారులు, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేకు సహకరిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలుపుతూ.. ఎన్యుమరేటర్లకు, సర్వే సిబ్బందికి సరైన సమాచారం అందించి సహకరించాలని ప్రజలను కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



# సర్వేకు ప్రజలు సహకరించాలి

**కమిషనర్ భాస్కర్ రెడ్డి**

**ప్రజానావ, కీసర, :**

నాగారం మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ మరియు కుల సర్వే( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో) మున్సిపల్, ఇతర శాఖ సిబ్బంది మీ ఇండ్లకు సమాచార సేకరణ నిమిత్తం వస్తున్నారని ఎన్యుమరేషన్ సిబ్బందికి మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 19913 గృహాల నుండి ఇట్టి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ సమాచార సేకరణ సందర్భంగా ఎన్యుమరేటర్లు 56 ప్రశ్నలతో కూడిన ఫారం నింపుతారు. కావున ఎన్యుమరేషన్ సిబ్బంది వచ్చే సమయానికి ఆధార్, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్ తదితర ఆధారాలను సిద్ధంగా ఉంచుకొని ఎన్యుమరేటర్లకు సహకరించగలరని మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు.



# ఫిల్మ్ నగర్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు

- జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆక్రమణలను తొలగించిన హైడ్రా
- రోడ్డు ఆక్రమించి నిర్మించిన కట్టడంపై స్థానికుల ఫిర్యాదు
- లేఅవుట్ ను పరిశీలించి.. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు నిర్ధారణ




**ప్రజానావ, ఖైరతాబాద్:** గ్రేటర్ పరిధిలోని అక్రమ కట్టడాలన్నీ కూల్చివేసే అధికారాన్ని తెలంగాణ ప్రభుత్వం హైడ్రాకు ఇచ్చిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో హైడ్రా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుంది. తాజాగా.. నగరంలోని ఫిల్మ్ నగర్‌లో అక్రమ నిర్మాణాలను తొలగించారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఫిల్మ్ నగర్‌లో ఉన్న ఆక్రమణలను హైడ్రా తొలగించింది.

ఫిలింనగర్‌లో రోడ్డు ఆక్రమించి నిర్మించిన కట్టడంపై స్థానికుల ఫిర్యాదుతో.. హైడ్రా ఫిలింనగర్ లేఅవుట్‌ను పరిశీలించింది. ఈ క్రమంలో.. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు జరిగినట్టు నిర్ధారించింది. అదే స్థలానికి అనుకుని ఉన్న ఇళ్లు ప్రహరీ కూడా ఆక్రమించి నిర్మించినట్టు గుర్తించింది హైడ్రా. అక్కడ రేకుల షెడ్డుతో పాటు ఆ పక్కనే ఉన్న ఇంటి ప్రహరీని జీహెచ్ఎంసీ అధికారులు కూల్చేశారు. కూల్చివేతలు జరిగిన వెంటనే చెత్తను తొలగించింది హైడ్రా. అనంతరం జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడారు. వెంటనే రోడ్డు నిర్మించాలని జోనల్ కమిషనర్‌కు హైడ్రా కమిషనర్ సూచించింది.

# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే..

- తాము మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ బండారం బయటపెడతాం
- ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేసీఆర్ బయటకు రాలేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**ప్రజానావ, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహారాష్ట్రలో ఆయన అన్నీ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కరీంనగర్‌లో కార్యకర్తలతో కలిసి ఆయన 'జితేందర్ రెడ్డి' సినిమాను చూశారు. సినిమా యూనిట్‌ను ఆయన అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే అబద్ధాలు అన్నారు. అందుకే మోసాలు, అబద్ధాలకు రేవంత్ రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలపై మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెప్పడం కాదని... తెలంగాణలో ఉండి చెప్పాలని సవాల్ చేశారు. నిజంగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి ఉంటే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మహారాష్ట్రలో యాడ్ ఇచ్చారని, అందులో వీటిని ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం చెప్పారని... కానీ 20 లక్షల మంది రైతులకు మాఫీ కాలేదన్నారు. ఇతర హామీలు కూడా అమలు చేయలేదన్నారు. హామీలు నెరవేర్చకుండానే మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మేమూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బండారాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వంపై పదకొండు నెలల కాలంలోనే వ్యతిరేకత వచ్చిందన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్నారని తెలిసే హర్యానాలో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీపై యుద్ధం చేస్తామని సీఎం అంటున్నారని... ఎందుకు చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నందుకా? రోడ్లకు నిధులు ఇస్తున్నందుకా? స్మార్ట్ సిటీలు తయారు చేస్తున్నందుకా? గ్రామాలను అభివృద్ధి చేస్తున్నందుకా? ఎందుకు యుద్ధం చేస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని ఒక్కో వ్యక్తిపై కేసీఆర్ ప్రభుత్వం రూ.1 లక్ష అప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకుమించి చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఎప్పుడో మరిచిపోయారన్నారు. అందుకే ఆయన ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వంటి వారిని తెలంగాణ సమాజం లీడర్‌గా భావించదన్నారు. రాష్ట్రంలో సమస్యలు వచ్చినప్పుడు బయటకు రాని కేసీఆర్... కేటీఆర్ బావమరిది రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తానని అంటున్నాడని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే ఓటేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిసెంబర్ 9 లోపు రైతు రుణమాఫీ చేస్తాం

- చేనేతకు పెండింగులో ఉన్న నిధులను త్వరలోనే మంజూరు చేస్తాం
- రైతులు తేమ లేకుండా ధాన్యం.. పత్తిని తీసుకురావాలి
- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- యాదాద్రి జిల్లాలో సహకార సంఘం భవనం ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:**



యాదాద్రి జిల్లా రామన్నపేటలో నూతనంగా నిర్మించిన సహకార సంఘం భవనాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. రైతు రుణమాఫీపై క్లారిటీ ఇచ్చారు. డిసెంబర్ 9 లోపు పూర్తిగా రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల మందికి రైతులకు రుణమాఫీ చేశాం.. రాష్టంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలోనే ఎక్కువ రుణమాఫీ జరిగిందని అన్నారు. దేశంలో ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని మంత్రి పేర్కొన్నారు. అలాగే.. పెండింగులో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. రామన్నపేటను కొత్త మార్కెట్‌గా పునరుద్ధరణ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం నుంచి వచ్చే ఏ పథకాన్ని అమలు చేయలేదు.. దీంతో సహకార సంఘాలు కోట్ల రూపాయలు నష్టపోయాయని అన్నారు. మరోవైపు.. చేనేతకు పెండింగులో ఉన్న నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని చెప్పారు. చేనేత ద్వారా తెలంగాణలో ఉన్న ప్రతి మహిళలకు చీరలు ఇస్తాం.. చేనేత వృత్తి మీద బ్రతికే కుటుంబాల కోసం వాళ్ళ అప్పులను కూడా ప్రభుత్వం మాఫీ చేస్తుందని అన్నారు. మరోవైపు.. వడ్ల కొనుగోలులో మిల్లర్స్‌తో మాట్లాడి వాళ్లకు మిల్లింగ్ ఛార్జీలు పెంచామని తెలిపారు. రైతులు తేమ లేకుండా ధాన్యం, పత్తిని తీసుకురావాలి.. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

## ఏపీలో అయ్యప్ప భక్తుడి దుర్మరణం



**వేములవాడ వాసిగా గుర్తింపు**

**ప్రజానావ, వేములవాడ:**

ఏపీలోని పెనుగొండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణలోని వేములవాడ పట్టణానికి చెందిన అయ్యప్ప భక్తుడు వంగపల్లి హరీశ్ (28) అనే యువకుడు మృతి చెందాడు. గత 24 రోజుల క్రితం వేములవాడకు చెందిన 10 మంది శబరిమలకు పాదయాత్రగా బయల్దేరారు. ఈక్రమంలో గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో హరీశ్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## పోలీస్ సిబ్బంది, అధికారులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత: సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్**

**ప్రజానావ, సిరిసిల్ల:**

పోలీసులు ఆరోగ్యానికి ప్రాధాన్యమిచ్చినప్పుడే విధులు సమర్థవంతంగా నిర్వహించగలుగుతారని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ సిబ్బంది, వారి కుటుంబసభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా ఎస్పీ సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యత అన్నారు. పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు ప్రతి రోజూ ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, సిబ్బందికి మద్దతుగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులు, యోగా, క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే గొప్ప సంపద అని, ప్రజలకు నిష్కళంకమైన సేవలను అందించడంలో ప్రతి పోలీసు జీవితంలో ఆరోగ్యం ఎలా కీలక పాత్ర పోషిస్తుందో కూడా వివరించారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. పిలవగానే వచ్చి అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఎల్వీ ప్రసాద్, అశ్విని హాస్పిటల్, తారక రామ హాస్పిటల్, కృష్ణ న్యూరో హాస్పిటల్, కొనార్క్ హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్ఐలు యాదగిరి, రమేశ్, స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేరస్తులకు శిక్ష పడేలా చూడాలి




**సిరిసిల్ల డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజన్**

**ప్రజానావ, సిరిసిల్ల:**

ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, నేరస్తులకు శిక్షపడేలా చూడాలని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం సిరిసిల్ల డీఎస్పీ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని దర్యాప్తు కేసుల స్థితిగతులతో పాటు నేరస్తుల అరెస్టు, సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో కేసుల్లో నేరస్తులు, నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో త్వరగతిన పరిశోధన పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. సబ్ డివిజన్ స్థాయి అధికారి పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరుచూ సందర్శిస్తూ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడంతో పాటు కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా జరిగేందుకు స్టేషన్ అధికారులకు పలు సూచనలు అందించాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని, ప్రధానంగా రౌడీ షీటర్ల వ్యవహారంపై నిరంతరం నిఘా పెట్టడంతో పాటు, కొత్తగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై రౌడీ షీట్లు తెరవాలన్నారు. శాంతి భద్రతలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ చేస్తూనే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్పీ వెంట సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



**ప్రజానావ, డోర్నకల్:**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్ బ్రాంచి లైనులో గూడ్స్ రైలుకు చెందిన మూడు వ్యాగన్లు శుక్రవారం రాత్రి పట్టాలు తప్పాయి. విజయవాడ నుంచి భద్రాచలం రోడ్(కొత్తగూడెం)కు ఈ గూడ్స్ 59 ఖాళీ వ్యాగన్లతో వెళుతోంది. రైలు డోర్నకల్ బ్రాంచి లైనులోకి ప్రవేశించగానే ఇంజిన్ వెనకాల 17,18,19 వ్యాగన్లు పట్టాలు తప్పడంతో ఈ ప్రమాదం జరిగింది. బ్రాంచి లైనులో ఈ సంఘటన చోటుచేసుకున్నందున రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదు. విషయం తెలియగానే వివిధ విభాగాల అధికారులు ప్రమాద స్థలికి చేరుకున్నారు. ప్రత్యామ్నాయ ఇంజిన్లు అమర్చి ముందున్న వ్యాగన్లను పోచారం వైపునకు, వెనకాలున్న వ్యాగన్లను పాపటపల్లి వైపునకు తీసుకెళ్లారు. పట్టాలు తప్పిన వ్యాగన్ల పునరుద్ధరణ రాత్రి 10 గంటల సమయంలో మొదలైంది. ప్రమాదానికి గల కారణం విచారణలోనే తెలుస్తుందని రైల్వే ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

## నోటీసులు బేఖాతరు

**ప్రజానావ, హుస్నాబాద్:**

నిబంధనలకు విరుద్ధంగా రైతులు నష్టపోయేలా కొనుగోళ్లు చేపట్టకూడదని వారం క్రితం 40 మందికి నోటీసులు జారీ చేసినా హుస్నాబాద్‌లో మార్పు కానరావడం లేదు. తాఖీదులను ఖాతరు చేయటం లేదు. హుస్నాబాద్ పట్టణంలో వ్యాపారులు దుకాణాల ముందు, దళారులు గ్రామాల్లో ధాన్యం, పత్తి కొనుగోళ్లు విచ్చలవిడిగా చేపడుతున్నారు. ప్రభుత్వరంగ సంస్థలు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా వాటికి పోటీగా కొని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేయకూడదు. వ్యాపారులు కొందరు తమ ఇష్టానుసారంగా ధర నిర్ణయించి కొంటున్నారు. తరుగు పేరిట కోత విధిస్తున్నారు. బహిరంగ కొనుగోళ్లపై మార్కెటింగు విభాగం అధికారులు నోటీసులు జారీ చేసినా కొందరు లెక్క చేయడం లేదు.


**లెక్కాపత్రం లేకుండానే..!**

రైతుల అవసరాలు, ప్రభుత్వ రంగ సంస్థల కొనుగోలు నిబంధనలను ఆసరా చేసుకుని కొనుగోళ్లకు తెరదీశారు. వ్యాపార వర్గాలు కొన్న సరుకుల వివరాలు రోజు వారి రిపోర్టు ఇవ్వాలి. ఇవేవీ పట్టించుకోకుండా పెద్దఎత్తున రైతుల నుంచి పత్తి, ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర కన్న క్వింటాలుకు రూ.300 తక్కువకు ధాన్యం సేకరిస్తున్నారు. పత్తిలో తేమ



శాతాన్ని అడ్డుగా చూపి ధర నిర్ణయిస్తున్నారు. పత్తిని ప్రస్తుతం కొని తర్వాత బినామీ రైతుల పేరిట సీసీఐకి అమ్ముతారు. కొందరు దళారులు రైతుల నుంచి పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్సు ప్రతులను సేకరిస్తున్నారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు ఉంటే రైతుల పత్తిని సీసీఐ కొనుగోలు చేస్తుంది. గతంలోనూ ఇదేవిధంగా పత్తి కొనుగోళ్లలో భారీగా అక్రమాలు జరిగాయనే విమర్శలు ఉన్నాయి. వీటిని నివారించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతోంది. ఈవిషయమై హుస్నాబాద్ మార్కెట్ కార్యదర్శి దాసరి ప్రభాకర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా తాము బహిరంగ కొనుగోళ్లు చేయవద్దని తాఖీదులు ఇచ్చామన్నారు. దుకాణాల వద్ద వెళ్లి కొనుగోలు చేస్తున్న వారి షట్టర్లు మూసివేయిస్తున్నామన్నారు. ఇకపై జరిమానా విధిస్తామన్నారు.

## ముగిసిన ఛట్ పూజలు




**ప్రజానావ, కాగజ్‌నగర్:**

కాగజ్‌నగర్ పట్టణం పారిశ్రామిక ప్రాంతం కావడంతో వివిధ ఆచార వ్యవహారాలకు నెలవుగా మారింది. వైవిధ్యభరితమైన సంస్కృతి.. వేషధారణ, ఆచారవ్యవహారాలతోపాటు పండగల్లోనూ కనిపిస్తోంది. ఆయా ప్రాంతాలకే పరిమితమైన ప్రత్యేకమైన పండగలు కాగజ్‌నగర్‌లో జరుపుకోవడం సమైఖ్య జీవన విధానాన్ని ప్రతిబింబిస్తోంది. దీపావళి సందర్భంగా ఇక్కడ ఉన్న ఉత్తర భారతీయులు 'ఛట్ పూజ' శుక్రవారం వేకువజామున వైభవంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని ఎస్పీఎం క్రీడా మైదానంలో గురువారం సూర్యాస్తమయం ప్రారంభమవగా శుక్రవారం సూర్యోదయంతో ముగించారు. కఠిన ఉపవాసం ఉండి వేకువజామున కొలను వద్ద పూజలు నిర్వహించారు. సూర్యదేవుడికి పండ్లు, ఫలహారాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సూర్య నమస్కారాలు చేశారు. జిల్లా పరిషత్ మాజీ ఇన్‌ఛార్జి ఛైర్మన్ కోనేరు కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు.

## డబ్బులు చెల్లించక పని చేయని ఎంఆర్ఐ

**ప్రజానావ, ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మ్యాగ్నెటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) యంత్రం ప్రారంభానికి ముందే పని చేయడం లేదు. డిసెంబరు 24న ప్రముఖ కంపెనీకి చెందిన రూ.11.20 కోట్ల విలువ చేసే ఆధునిక ఎంఆర్ఐ పరికరాన్ని బెంగళూరులో కొనుగోలు చేసిన వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఈ ఏడాది ఏప్రిల్ 18న రిమ్స్‌లో ఏర్పాటుచేసింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, లేదా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క చేతుల మీద యంత్రాన్ని ప్రారంభించేలా రాష్ట్ర వైద్య శాఖ భావించినా ఆచరణలోకి రాలేదు. ఎంఆర్ఐ కొనుగోలు చేసే సమయంలో రాష్ట్ర వైద్యశాఖ కంపెనీకి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం 60 శాతం, రిమ్స్‌కు తరలించాక 30 శాతం, మిగిలిన 10 శాతం యంత్రం పని తీరును చూసి చెల్లించాల్సి ఉంది. మూడేళ్ల పాటు సదరు కంపెనీ ఎంఆర్ఐ బాగోగులను పర్యవేక్షించాల్సి ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 18న రిమ్స్‌లో ఎంఆర్ఐ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేసిన కంపెనీ తమకు ఇంకా 90 శాతం నిధులు చెల్లించలేదని పలుమార్లు వైద్య శాఖకు లేఖలు రాసింది. చివరిగా గత నెల 11న మరోసారి లేఖ రాసింది. అయినా ఆ శాఖ స్పందించకపోవటంతో ఎంఆర్ఐ పని చేయకుండా సదరు కంపెనీ సాంకేతిక సేవలను నిలిపివేసింది. ఫలితంగా ఆధునిక ఎంఆర్ఐ అందుబాటులోకి వచ్చిందనే ఆనందం తీరకముందే మళ్లీ




పాత కథే పునరావృతమైంది. ప్రభుత్వం స్పందించి కంపెనీతో సంప్రదింపులు జరిపితే తప్ప అది పనిచేసే అవకాశం లేదు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంఆర్ఐ అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజానావ, సిరిసిల్ల:**


జిల్లాలో హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్ల చే సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వే పై సీ.ఎస్. శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వే పై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతు



- జిల్లా కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి
- ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి
- సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది

న్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్ లెట్ లోనీ అంశాలలో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎం.పి.డి.ఓ., తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, ఇతరులు వస్తే సమాచారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## పాతాళగంగ.. పైపైకి..!




**ప్రజానావ, మహబూబాబాద్:**

భూగర్భ జల శాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో గత ఏడాది అక్టోబర్ నెలతో పోలిస్తే ఈ అక్టోబర్‌లో 13 మండలాల్లో భూగర్భజల మట్టం పెరిగింది. ఈ సంవత్సరం వానాకాలం సీజన్‌లో జూన్, జులై నెలల్లో వర్షాలు అంతగా కురియలేదు. ఆగస్టు 31న అలాగే సెప్టెంబర్ మొదటి వారంలో మాత్రం కొద్ది రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. పలు మండలాల్లో వరదలు ముంచెత్తాయి. కొన్ని మండలాల్లో ఊహించని విధంగా వర్షపాతం అత్యధికంగా నమోదైంది. వరద నీటితో అనేక చెరువులకు గండ్లు పడ్డాయి. వాగులు పొంగి ప్రవహించాయి. గతఏడాది సెప్టెంబర్ నెలతో ఈ సెప్టెంబర్‌ను పోలిస్తే భూగర్భ జలమట్టం పెరగలేదు. అక్టోబర్ వచ్చేసరికి పరిస్థితి మారింది. భారీ వర్షాల ఫలితంగా మొత్తం 18 మండలాల్లో చిన్నగూడూరు, సీరోలు, గూడూరు, గార్ల, డోర్నకల్ మినహా మిగతా మండలాల్లో భూగర్భ జలాల మట్టం పెరిగింది. వర్షాలు బాగా కురిసిన కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, మరిపెడ, పెద్దవంగర, మహబూబాబాద్ మండలాల్లో ఆ ప్రభావం భూగర్భ జలాల వృద్ధిపై కనిపించింది.

**ఆశాజనక పరిస్థితి**

ఈ ఏడాది జిల్లాలో వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభంలో వర్షాలు అంతంత మాత్రంగానే ఉండడంతో భూగర్భ జలాల అభివృద్ధిపై తొలుత నిరాశే కలిగింది. ఆ తర్వాత కురిసిన భారీ వర్షాలు ఆశలను కల్పించాయి. అయితే వరదల వల్ల పలు జల వనరుల్లో గండ్లు పడి నీరు నిలువకుండా చేశాయి. అయినప్పటికీ 13 మండలాల్లో భూగర్భ జలాలు పెరగడం యాసంగి పంటలకు ఆశాజనకంగా మారింది.

# అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్య



**ప్రజానావ, సిరిసిల్ల:**

సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట రోడ్డులోని నివాసం ఉంటున్న నేత కుటుంబానికి చెందిన భైరి అమర్ (45), ఆయన భార్య స్రవంతి (40) దంపతులు అప్పుల బాధతో శనివారం ఆత్మహత్య చేసుకున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులకు ఇద్దరు ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు.

# ఉద్రిక్తంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ధర్నా

- అడ్డుకున్న పోలీసులు
- ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రికి తరలింపు
- పోలీసుల తీరుపై కేటీఆర్, హరీశ్ ఆగ్రహం



**ప్రజానావ, హుజూరాబాద్:**

దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలంటూ భారాస ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజూరాబాద్‌లో చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా మారింది. దళిత కుటుంబాలతో కలిసి అంబేడ్కర్ చౌరస్తా వద్దకు ధర్నా నిర్వహించేందుకు వస్తుండగా స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. పోలీసులకు, దళితులకు మధ్య జరిగిన ఈ తోపులాటలో ఓ మహిళకు స్వల్పగాయాలు అయ్యాయి. అనంతరం దళిత కుటుంబాలతో కలిసి కౌశిక్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తా దగ్గర దాదాపు గంటపాటు ధర్నా నిర్వహించారు. దీంతో కరీంనగర్ వరంగల్ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రంగప్రవేశం చేసి కౌశిక్‌రెడ్డిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వస్తోందని చెప్పడంతో వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని ధర్నా చేస్తుంటే.. పోలీసులు తన తోపాటు, ధర్నా చేస్తున్న వారిని తీవ్రంగా కొట్టారని కౌశిక్ రెడ్డి ఆరోపించారు.

**దళిత బంధు అడిగితే దాడి చేస్తారా?: కేటీఆర్**

ఈ ఘటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. దళిత బంధు సాయం అడిగితే ఎమ్మెల్యేపై దాడి చేస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యమంటే? అని నిలదీశారు. ‘‘ ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. కౌశిక్‌రెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో అతడిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న ఎమ్మెల్యేపై సీఎం దాడి చేయించారు. ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. అరెస్టు చేసిన భారాస కార్యకర్తలందర్నీ విడుదల చేయాలి’’ అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**కౌశిక్ రెడ్డికి హరీశ్‌రావు ఫోన్**

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్ చేశారు. ఘటన జరిగిన తీరు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. న్యాయపరంగా ముందుకెళ్దామని సూచించారు.

# భాజపా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేక పార్టీ: మంత్రి పొన్నం



**ప్రజానావ, ఖైరతాబాద్:**

కులగణనపై భాజపా ఎంపీ లక్ష్మణ్ చేసిన ఆరోపణలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఖండించారు. భాజపా కులగణనకు అనుకూలమా? వ్యతిరేకమా..? అనేది లక్ష్మణ్ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సామాజిక మార్పు తీసుకురావడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వం సేకరిస్తున్న సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన మాటలను ఒక్కరోజైనా భాజపా రాష్ట్ర నేతలు ఖండించారా? అని నిలదీశారు. భాజపా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేక పార్టీ అన్నారు. భాజపా నేతల వ్యాఖ్యల పట్ల బలహీన వర్గాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

‘‘ఐఐటీ, ఐఐఎం లాంటి ఉన్నత విద్యాసంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ కాదా? కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర భాజపా నాయకులు ఒత్తిడి తెచ్చేది ఉందా.. లేదా? ఎన్నికల కోసం కులగణన చేస్తున్నట్లు భాజపా నేత లక్ష్మణ్ ఆరోపణలు చేయడంలో అర్థం లేదు. ఇప్పుడు ఏ ఎన్నికలు ఉన్నాయో లక్ష్మణ్ చెప్పాలి. స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీ రిజర్వేషన్లు పెట్టాలా.. వద్దా.. భాజపా నేతలు స్పష్టం చేయాలి’’ అని డిమాండ్ చేశారు.

# రైతులారా.. అధైర్యపడొద్దు

## మంత్రి పొంగులేటి



**ప్రజానావ, హైదరాబాద్:**

రైతులు అధైర్యపడొద్దని, పంటలకు మద్దతు ధర ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డిసెంబర్ ఆఖరిలోపు పెండింగ్‌లో ఉన్న రూ.13 వేల కోట్ల రుణమాఫీ చేస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. డిసెంబర్‌లో గ్రూప్ 1 అభ్యర్థులకు నియామకపత్రాలు ఇచ్చేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.


# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ప్రజానావ, భువనగిరి :**



జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి అంచనామచంద్రన్ కోరారు. వలిగొండ మండలంలోని మందాపురంలో ఐకేపీ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరగాలని అధికారులకు సూచనలు చేశారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అధికారులు పకడ్బందీగా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగిందని, ఎన్ని ట్యాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయని, రిజిస్టర్ లను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. సంబంధిత అధికారులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరును పర్యవేక్షణ చేయాలని సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించి, సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇష్టం లేని వివాహం చేస్తున్నారని యువకుడి ఆత్మహత్య



**ప్రజానావ, గాంధారి:**

మండల పరిధిలోని జువ్వాడి గ్రామానికి చెందిన ముచ్చర్ల (చాకలి సంపత్) ఆత్మహత్య చేసుకున్నాడు. తనకు ఇష్టం లేని వివాహం చేస్తున్నారని ఈ నెల 7న మధ్యాహ్నం చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఫోన్ చేసినా స్పందించలేదు. ఆరోజు ఇంటికి కూడా రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాంధారి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జువ్వాడి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు చాకలి సంపత్‌గా గుర్తించారు. సంపత్ మృతికి గల కారణాలపై విచారణ చేస్తున్నామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# చిన్నారి వైద్యానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం



**ప్రజానావ, భూపాలపల్లి:**

తమ కుమార్తెకు వచ్చిన వ్యాధితో తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు పాపకు మెరుగైన వైద్యం అందించడానికి అప్పులు చేసినా సరిపోక ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నెల 3న పలు మీడియాల్లో ‘ఈ చిన్నారి వైద్యానికి.. రోజుకు రూ.2.50 లక్షలు’ కాలేయ వ్యాధితో సతమతం.. చికిత్సకు సాయం చేయాలని తల్లిదండ్రుల వేడుకోలు.. అని ప్రచురితమైన కథనానికి స్పందించి పలువురు దాతలు ముందుకు వచ్చారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశీంపల్లికి చెందిన పూసల యోగేంద్రచారి, కీర్తన దంపతుల పెద్ద పాప మోహన సాయిప్రియకు లివర్ ఇన్ఫెక్షన్ అయింది. నాలుగేళ్ల పాపకు రోజూ లివర్, కిడ్నీ డయాలసిస్‌కు పెద్ద మొత్తంలో హైదరాబాద్ రెయిన్ బో ఆసుపత్రిలో ఖర్చు వుతోంది. దీంతో కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల జూనియర్ అసిస్టెంట్ వేణవంక సంపూర్ణచారి స్పందించారు.

పలు పత్రికల్లో వచ్చిన కథనాలకు తమ స్నేహితులు, తోటి ఉద్యోగులకు వాట్సప్‌లో పంపించడంతో అందరు కలిసి రూ.2 లక్షల నగదు శుక్రవారం పాప తల్లిదండ్రులకు అందించినట్లు సంపూర్ణచారి తెలిపారు. ఆర్థిక సాయం అందించిన సంపూర్ణచారితో పాటు ఇతర దాతలకు ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరైనా దాతలు ఆర్థికసాయం చేయాలని వేడుకుంటున్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ప్రజానావ, మహబూబాబాద్:**

మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 44 మందికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. త్వరలో ఇందిరమ్మ గృహాలను రాజకీయ పార్టీలకు అతీతంగా నిరుపేదలకు మంజూరు చేస్తామన్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి రైతు రుణమాఫీ, రైతుభరోసా నిధులను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల మండలాధ్యక్షులు, రెవెన్యే అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

**ప్రజానావ, మిరుదొడ్డి:**



ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మండపంలో డీఎస్సీ 2024 నియామకాల్లో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన పలువురిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారుఅనంతరం నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాయిలు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నవంబర్ 14 నుంచి కాంగ్రెస్ ప్రజా విజయోత్సవాలు

**ప్రజానావ, ఖైరతాబాద్:**

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్మ్యాప్ సిద్ధం చేశారు.



దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. ‘‘ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం. ఉత్సవాల్లో భాగంగా పలు కంపెనీలో ఒప్పందాలు చేసుకుంటాం. గ్రూప్ 4కు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేస్తాం. డిసెంబర్ 9న హైదరాబాద్‌లో భారీగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తాం’’ అని తెలిపారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



**ప్రజానావ, బీర్కూర్:**

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు గాదం సత్యనారాయణ అన్నారు. బీర్కూర్ మండలకేంద్రంలో శనివారం నాలుగు చెరువుల్లో చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 768 చెరువుల్లో 1,041,85,589 చేపపిల్లను విడుదల చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 457 చెరువుల్లో 53.38 లక్షల చేపపిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక డివిజన్ అభివృద్ధి అధికారి డోలీసింగ్, దామరంచ సొసైటీ ఛైర్మన్ కమలాకర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ సాయిలు, కాంగ్రెస్ మండలనాయకులు తదితరులు, పంచాయతీ కార్యదర్శి గంగారమ్ పాల్గొన్నారు.

**తెలంగాణ తిరుమల దేవస్థానంలో పూజలు చేసిన ఎమ్మెల్యే**

బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానాన్ని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారిని అర్చనలు, అభిషేకాలతోపాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయాభివృద్ధిపై కమిటీ సభ్యులతో చర్చించారు. ఆయనవెంట మైలారం సొసైటీ ఛైర్మన్ హనుంతరావు, ఆలయ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, అప్పారావు, నర్సరాజు, రాజు తదితరులు ఉన్నారు.



# అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజానావ, వికారాబాద్:**

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శివా రెడ్డి పేట్ గ్రామం నందు 133, 134 పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు ఓటరు లిస్ట్ లో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాల లో బి ఎల్ ఓ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదుకు నేడు, రేపు బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పే రు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు .అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8 ఏ దరఖాస్తులు బీఎల్ వోల దగ్గర అందు బాటు లోవుంటాన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్ లైన్ లో www.nvsp.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు. ఈ పోలింగ్ స్టేషన్ పరిది లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, లిస్ట్ లో ఏవైనా మార్పులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, తహశీల్దార్ లక్ష్మి నారాయణ, బీఎల్ వోలు స్వరూప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.


# కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## సర్వే ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

**ప్రజానావ, వికారాబాద్:**

హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో.. కలెక్టర్లు , ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడీవోసీ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు, కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ..ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను,ఎన్యూమరేటర్లను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమాన్ని ,సిబ్బంది నిబద్ధత,అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు.




ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని ,వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు,పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ.. సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ్యానాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, డీపీవో జయసుధ, సీపీవో అశోక్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.



# హిందూ ధర్మ పరిరక్షణ సంస్థ సహాయ కార్యదర్శిగా లక్ష్మణ్

**ప్రజానావ, మేడ్చల్:**

మేడ్చల్ మండల సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సంస్థ సహాయ కార్యదర్శిగా ధాత్రిక లక్ష్మణ్ ను నియమిస్తున్నట్లు భాగ్యనగర కన్వీనర్ ధర్పల్లి సంపత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేశం, సనాతన హిందూ ధర్మ ప్రధాన కార్యదర్శి తిరుమల మనోహరాచార్య తెలిపారు.

# ఆటల పోటీల ద్వారా విద్యార్థులకు మేథోశక్తి

**తుంకుంట విజ్ఞాన భారతి స్కూల్ లో చేస్ పోటీలను ప్రారంభించిన డీఈవో విజయకుమారి**

**ప్రజానావ, శామీర్ పేట :**

విద్యార్థులు ఆటల పోటీల ద్వారానే విద్యార్థుల మేదోశక్తిని పెంపొందించడం జరుగుందని జిల్ల విద్యాధికారి ఐ. విజయకుమారి అన్నారు. శనివారం తుంకుంటలోని శ్రీ విజ్ఞాన భారతి స్కూల్ చేస్ పోటీలను ఆమె ప్రారంభించారు. 68వ స్టేట్ లెవల్ చెస్ పోటీలకు తెలంగాణ ఉమ్మడి జిల్లాల నుండి 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో నెగ్గిన విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో జరిగే చెస్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు




హన్మంతరెడ్డి, ఎంఈవో వసంత కుమారి, ఎస్జిఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య, పీజికల్ డైరెక్టర్ సత్తిరెడ్డి, అరుణజ్యోతి, కవిత, మదన్ మోహన్ రెడ్డి, మురళీకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వంశి, ప్రధానఉపాధ్యాలు గోనె సంగీత, పీఈటీ గోనె ప్రశాంత్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

## మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**ప్రజానావ, కీసర:**


నాగారం మున్సిపల్ పరిధిలో శనివారం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా భాగ్యనగర్ కాలనీ 17వ వార్డులో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని మరియు ఎన్యుమరేటర్లకు అడిగే ప్రశ్నలకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ధరణి పాస్ బుక్ తదితర సమాచారం ఇవ్వగలరని కోరారు.ఈ కార్యక్రమంలో బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్.ఎస్. భాస్కర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ చంద్రకళ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.



# లక్ష్మీనరసింహ స్వామి వారి సేవలో కీసర ఆర్డీవో

**ప్రజానావ, కీసర:**

కీసర మండలం చీర్యాల గ్రామంలోని చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో కార్తీకమాసం సందర్భంగా శనివారం చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారిని కీసర ఆర్డీవో సైదులు, ఎమ్మార్వో అశోక్ కుమార్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలతో స్వామివారి చిత్రపటం అందజేసి ఆశీర్వదించారు.



# సాంప్రదాయాలను పిల్లలకు అందించడమే మెగా కార్నివాల్





**ప్రజానావ, వికారాబాద్:**

వికారాబాద్ జిల్లా పట్టణ పరిధిలో నీ సెయింట్ జూడ్స్ పాఠశాలలో కన్నుల పండుగగా మెగా కార్నివాల్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ రామచంద్రయ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలు ఫోన్లు వాడడం ప్రమాదకరమని అన్నారు. పిల్లలు ఫోన్లో చూస్తే తమ పనులకు ఎలాంటి డిస్టబెన్స్ ఉండదని తల్లిదండ్రులు కూడా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. కానీ పిల్లలు ఫోన్లు చూడటం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయని రామచంద్రయ్య తెలిపారు. షాపింగ్ నుంచి బ్యాంకింగ్ సేవల వరకు అన్ని మనం కూర్చున్న చోట నుంచి సెల్ ఫోన్లతోనే జరుగుతున్నాయని రామచంద్రయ్య అన్నారు. కరోనా కంటే ముందు పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇచ్చే వారే కాదని కానీ కరోనాకాలం మొదలైనప్పటి నుంచి ఆన్లైన్ క్లాసుల వల్ల స్కూల్ కాలేజీ పిల్లలు మొబైల్ ఫోన్లకు బాగా అలవాటు పడ్డారన్నారు. చిన్నపిల్లల ఏడుపును ఆపడానికి సెల్ ఫోన్ అలవాటుగా చేస్తున్నారు తల్లిదండ్రుల అని అన్నారు. కానీ ఫోన్ లో నుంచి వెలువడే విద్యుత్ దయస్కాంత వికిరణం పిల్లల ఆరోగ్యానికి ప్రమాదకరమన్నారు. పిల్లల మెదడు పెద్దల మెదడు కంటే రెట్టింపు రేడియేషన్ను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని ఆయన తెలిపారు. సెల్ ఫోన్ పిల్లలు వాడడం వల్ల నిద్రలేమి, మెదడు పనితీరు తగ్గడం, పిల్లల ప్రవర్తనపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. సెల్ ఫోన్ కు బదులుగా తల్లిదండ్రుల తమ పిల్లలను దగ్గర్లో ఉండే పార్కులు లేదా బీచ్ లోకి తీసుకెళ్లాలని సూచించారు. పిల్లలు మానసికంగా ఉత్సాహంగా ఉండాలంటే ఆటపాటల్లో ముందుండే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం పాఠశాలలో నిర్వహించిన మెగా కార్నివాల్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఉషారాణి తో కలిసి పిల్లలు తయారుచేసిన తెలంగాణ సాంప్రదాయ వంటకాలను. తెలంగాణ పండుగలను గొర్రెల కాపరులుగా వేషధారణలో నిర్వహించిన విద్యార్థులను భారతదేశ రాష్ట్రాల డ్రెస్ల విధానంలో ఉన్న విద్యార్థులను ప్రేమతో పలకరించారు. తెలంగాణలో అత్యంత ముఖ్యంగా నిర్వహించే దీపావళి పండుగ దీపాలను విద్యార్థులు పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తెలంగాణ పండుగలు ప్రాముఖ్యతను తెలంగాణ సాంప్రదాయాలను భారతదేశ పద్ధతులను సాంప్రదాయాలను ప్రతి విద్యార్థి తెలుసుకొనే విధంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ మెగా కార్నివాల్ నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. మెగా కార్నివాల్ లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శన తల్లిదండ్రులను చూపరులను చాలా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థినీలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి తుంకి రమేశ్

**ప్రజానావ, శామీర్ పేట:** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ తలపెట్టిన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు కీలక ముందడుగు పడిందని శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి తుంకి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని మజీద్ పూర్ గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులానికి సబంధించిన వివరాలను అధికారులు సేకరించనున్నారు అని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో రెండు పార్టులుగా కుటుంబాల నుంచి వివరాలు సేకరించనున్నట్టు తెలిపారు. పార్టు 1లో.. కుటుంబ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు కుటుంబ సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు నమోదు చేసుకోనున్నారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు కుటుంబ యజమానితో ఉన్న రిలేషన్, మతం, కులం, సామాజిక వర్గం, మాతృభాష, ఆధార్ కార్డు వివరాలు సేకరించనున్నారు. వీటితో పాటుగా.. దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారికి సంబంధించి సమాచారం, వైవాహిక స్థితి కూడా నమోదు చేసుకోనున్నారు. మరోవైపు.. విద్యాభ్యాసానికి సంబంధించిన వివరాలను కూడా ప్రభుత్వం సేకరించనుంది. ఇందులో ఎలాంటి పాఠశాలలో విద్యను అభ్యసించారు, విద్యార్హతలు, అత్యున్నత విద్య ఏ మాధ్యమంలో చదివారనే వివరాలతో పాటు.. పాఠశాలలో చేరిన నాటికి వయసు, బడి మానేసినట్టయితే అందుకు సంబంధించిన వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్, మాజీ ఎంపిటీసీ సరసం అశోక్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షుడు అబ్బాగౌని ఎట్టయ్య గౌడ్, అబ్బోగౌని భాస్కర్ గౌడ్, గిర్మాపూర్ నర్సింగరావు, తుంకి స్వామి, కారోబార్ వీరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## 'సీతాఫలం' స్వీట్స్ ..
# టేస్ట్ అదుర్స్



ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన పండ్లలో సీతాఫలం ఒకటి. సహజసిద్ధంగా పండే ఈ పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఏ, సీతోపాటు యాంటీ యాక్సిడెంట్స్, ఫైబర్, పొటాషియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు లభించే ఈ పండును చాలా మంది తింటూ ఉంటారు. అయితే వీటితో స్వీట్స్ కూడా చేసుకోవచ్చని తెలియదు. ఈ రోజు సీతాఫలంతో స్వీట్స్ ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ సీతాఫలాలతో ఖీర్‌తో పాటు మిల్క్ షేక్ కూడా చేసుకోవచ్చు. అయితే ఆ స్వీట్స్‌ని ఎలా చేసుకోవాలి, వాటికి కావాల్సిన పదార్థాలు అనేది ఈ స్టోరీలో వివరించాం చూడండి.

### సీతాఫలం ఖీర్ తయారీకి కావాల్సిన పదార్థాలు

ఒక లీటర్ చిక్కటి పాలు
గింజలు తీసిన ఒక కప్పు సీతాఫలం గుజ్జు
సరిపడ చెక్కెర
రెండు టేబుల్ స్పూన్ల జీడిపప్పు
ఒక టేబుల్ స్పూన్ కిస్మిస్
పంచదార కలపని యాభై గ్రాముల పచ్చికోవా
ఒక టీ స్పూన్ యాలకుల పొడి

### సీతాఫలం ఖీర్ తయారీ విధానం..

ముందుగా ఒక గిన్నెలో పాలు పోసుకొని ఒక పొంగు వచ్చే వరకు ఆ పాలను మరిగించుకోవాలి. అనంతరం స్టవ్ తక్కువ చేసి.. అందులో రెండు టేబుల్ స్పూన్ల జీడిపప్పు, ఒక టేబుల్ స్పూన్ కిస్మిస్ వేసుకొని.. పాలు గిన్నెలో సగం అయ్యేంత వరకు మరిగించుకోవాలి. ఆ తరువాత ఆ పాలలో ఈ ఖీర్ చేయడానికి సరిపడా చెక్కెర, 50 గ్రాముల పచ్చికోవా వేసుకొని కలుపుకోవాలి.

అనంతరం చెక్కెర తియ్యగా ఉందా లేదా ఇంకొంచెం వేయాల్సి వస్తే వేసుకోవచ్చు. రుచికి సరిపడా చెక్కర వేసుకున్న తరువాత.. కోవా మొత్తం కరిగే విధంగా కలుపుతూ మరిగించుకోవాలి. తరువాత ముందుగా గింజలు తీసిపెట్టుకున్న సీతాఫలం గుజ్జును పాలలో వేసుకొని.. ఒక టీ స్పూన్ యాలకుల పొడి వేసుకొని బాగా కలుపుకోవాలి. ఖీర్ దగ్గరపడ్డ తరువాత కిందకి దించుకుంటే.. సీతాఫలం ఖీర్ సిద్ధమైనట్లే. దీనిని వేడివేడిగా అయినా తినొచ్చు. లేదా ఫ్రిడ్జ్‌లో పెట్టుకొని అయినా తినొచ్చు. ఎలా తిన్నా దీనికి సంబంధించిన రుచి అద్భుతంగా ఉంటుంది. అలాగే ఒకసారి తింటే ఇంకోసారి తినే విధంగా ఉంటుంది.

### సీతాఫలం మిల్క్ షేక్ తయారీకి కావాల్సిన పదార్థాలు

ఒక లీటర్ చిక్కని పాలు
రెండు పండిన సీతాఫలాలు
రెండు టేబుల్ స్పూన్ల చెక్కర
అయిదు జీడిపప్పు,
అయిదు బాదంపప్పు

### సీతాఫలం మిల్క్ షేక్ తయారీ విధానం

ముందుగా సీతాఫలం నుంచి గుజ్జు తీసి ఒక కప్పులో వేసుకోవాలి. అనంతరం ఒక మిక్సీలో సీతాఫలం గుజ్జు, జీడిపప్పు, బాదంపప్పు, పంచదార (కావాలనుకుంటే తేనె కూడా వేసుకోవచ్చు), పాలు వేసుకొని బాగా కలిపేవిధంగా బ్లెండ్ చేసుకోవాలి. అనంతరం మిల్క్ షేక్‌పై డ్రై ఫ్రూట్స్ తురుము, కొంచెం సీతాఫలం గుజ్జును గార్నిష్ చేసుకుంటే సరిపోతుంది. అనంతరం ఆ మిల్క్ షేక్‌ను ఎంజాయ్ చేస్తూ తాగొచ్చు.





## పటిక బెల్లంతో
# ఇన్ని లాభాలా?

పటిక బెల్లం చాలా ఆయుర్వేద చికిత్సలో విరివిగా వాడుతుంటారు. ఈ బెల్లంలో అనేకమైన ప్రయోజనాలు కూడా దాగి ఉన్నాయి. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది.

దంత సంరక్షణ కోసం..

పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది. పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది.

ముడతలు తగ్గిపోతాయి..

పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.





## ఫేస్ క్రీమ్స్ ఇంట్లోనే
# తయారుచేసుకోండిలా..!

ముఖం కాంతివంతంగా కనిపించడం కోసం.. గ్లో నెస్ కోసం మార్కెట్ లో దొరికే ఖరీదైన ఫేస్ క్రీమ్స్ వాడుతుంటారు. వీటితో డబ్బు నష్టపోతాం.. అందులో వాడే రసాయనాల వల్ల చర్మం కూడా పాడువుతుంది.. అలా కాకుండా ఇంట్లోనే సహజసిద్ధంగా ఫేస్ క్రీమ్స్ తయారు చేసుకోవచ్చు.. అదెలాగో ఈ కథనంలో తెలుసుకుందాం.. ఫేస్ మాస్క్‌లు చర్మానికి తేమను పునరుద్ధరించడమే కాకుండా, తక్కువ సమయంలో చర్మం యొక్క పాత గ్లోను తిరిగి తెస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచే ఫేస్ మాస్క్‌లను ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.



### 1. తేనె, స్ట్రాబెరీ ఫేస్ మాస్క్:

**కావలసినవి:**


తేనె – 1 టీ స్పూన్
స్ట్రాబెరీ పేస్ట్ 1 టేబుల్ స్పూన్
తయారీ విధానం:పైన చెప్పిన మోతాదుల్లో స్ట్రాబెరీ పేస్ట్ , తేనెను తీసుకుని మిక్స్ చేసుకోవాలి. తర్వాత దీనిని ముఖానికి మాస్క్ లాగా వేసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. రెండూ అనేక పోషకాలను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కాంతిని పెంచడమే కాకుండా మృతకణాలను తొలగిస్తాయి. స్ట్రాబెర్రీలో సాలిసిలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడుతుంది.

### 2. అరటిపండు, తేనె, పసుపుతో ఫేస్ మాస్క్:

**కావలసినవి:**

అరటిపండు గుజ్జు – 1 టేబుల్ స్పూన్
తేనె 1 టీ స్పూన్
పసుపు 1 టేబుల్ స్పూన్
తయారీ విధానం: పైన చెప్పిన మోతాదుల్లో అరటిపండు గుజ్జుతో పాటు, తేనె, పసుపు వేసి ఒక బౌల్‌లో మిక్స్ చేసుకోవాలి. ఆ తర్వాత దీనిని ముఖానికి అప్లై చేసి 10 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరుచుగా చేయడం వల్ల ముఖం అందంగా మారుతుంది. అంతే కాకుండా ముఖంపై మొటిమలు కూడా రాకుండా ఉంటాయి. అరటి పండులోని పోషకాలు చర్మాన్ని మృదువుగా చేస్తాయి. అంతే కాకుండా మొటిమల సమస్యను కూడా చాలా వరకు తగ్గిస్తాయి. అరటిపండు, తేనె, పసుపుతో చేసిన ఫేస్ మాస్క్ ముఖాన్ని మెరిసేలా చేయడంతో పాటు చర్మాన్ని మృదువుగా మార్చడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ నేచురల్ ఫేస్ మాస్క్ డ్రై స్కిన్ ఉన్న వారికి చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. అరటిపండులో విటమిన్ ఎ, బి, సి ఉంటాయి. ఇవి చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి పనిచేస్తుంది. గ్లోయింగ్ స్కిన్ అందిస్తుంది.

# ఇంకా మేం కుటుంబమే.. హార్దిక్ పాండ్యతో విడాకులపై నటాషా వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:**

భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య నుంచి తాను విడిపోతున్నట్లు సంచలన ప్రకటన చేసినప్పటినుంచి సెర్బియా నటి నటాషా స్టాంకోవిచ్ వార్తల్లో నిలుస్తోంది. భారత్‌ను వదిలి సెర్బియా వెళ్లిపోయిందని సోషల్ మీడియాలో వార్తలూ వచ్చాయి. అయితే, అవన్నీ వదంతులేనని నటాషా కొట్టిపడేసింది. తన కుమారుడు ఇక్కడే స్కూల్‌కు వెళ్తున్నాడని.. అలాంటి సమయంలో సెర్బియాకు ఎందుకు వెళ్తానని ప్రశ్నించింది. గత జులైలో తామిద్దరం విడాకులు తీసుకుంటున్నట్లు నటాషా, హార్దిక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ''నేను సెర్బియాకు వెళ్లిపోయినట్లు చాలా వార్తలు వచ్చాయి. నేనెందుకు వెళ్లిపోతాను? నాకు కుమారుడు ఉన్నాడు. అతడు పాఠశాలకు వెళ్తున్నాడు. కాబట్టే, సెర్బియాకు వెళ్లే అవకాశమే లేదు. అది ఎప్పటికీ జరగదు. హార్దిక్‌తో విడిపోయినా.. ఇప్పటికీ మేమంతా కుటుంబసభ్యులుగానే ఉన్నాం. దానికి కారణం మా కుమారుడు. అతడి వల్లే ఓ ఫ్యామిలీగా కొనసాగుతున్నాం. నేను హార్దిక్‌తో కలిసి ఉండలేను కానీ, అగస్త్యకు మాత్రం ఇద్దరం పేరెంట్స్‌గా ఉంటాం. నేను సెర్బియాకు ప్రతి సంవత్సరం వెళ్తూనే ఉంటా. దాదాపు పదేళ్ల నుంచి ఇలానే జరుగుతోంది. సింగిల్ పేరెంట్‌గా ఉన్న నేను నిరంతరం నేర్చుకుంటూనే ఉన్నా. వ్యక్తిగతంగా కుమారుడిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కష్టపడుతూనే ఉంటా. అగస్త్యతో నా ప్రేమను పంచుకుంటూనే ఉన్నా. అతడిని సంతోషంగా ఉంచేందుకు అలానే చేయాల్సిఉందని అర్థమైంది. అతడికి తల్లిగా నా అవసరం ఉంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంచేందుకు తపిస్తున్నా. నేనెప్పటికీ దిగజారిపోను. నన్నెవరూ టచ్ చేయలేరనేవిధంగా బలంగా నిలబడతా. బయట నుంచి ఎన్ని విమర్శలు, కామెంట్లు వచ్చినా పట్టించుకోను. నా మనసు ఎంత స్వచ్ఛంగా ఉందనేది నాకు తెలుసు. దానిని ఎవరూ కదపలేరు. తప్పకుండా గొప్ప స్థానానికి చేరుకొంటాననే నమ్మకం ఉంది. ఇప్పటివరకు నా జీవితంపై పశ్చాత్తాపంతో అస్సలు లేను. నా కుమారుడికి సమయం కేటాయిస్తా'' అని నటాషా తెలిపింది.

# సమరోత్సాహంతో భారత్, సౌతాఫ్రికాకు సవాల్




**నేడు రెండో టీ20**

**గ్కెబెర్హా:**

సౌతాఫ్రికాతో ఆదివారం జరిగే రెండో టి20 మ్యాచ్‌కు టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. ఇప్పటికే తొలి టి20లో గెలిచి జోరుమీదున్న భారత్ ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ఉంది. ఆతిథ్య సౌతాఫ్రికా కూడా గెలుపే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. తొలి మ్యాచ్‌లో ఎదురైన పరాజయానికి బదులు తీర్చుకువాలనే పట్టుదలతో ఉంది. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో పోరు ఆసక్తికరంగా సాగడం ఖాయం.

**సంజు జోరు సాగాలి..**

తొలి టి20లో విధ్వంసక శతకంతో చెలరేగిపోయిన ఓపెనర్ సంజు శాంసన్‌పై ఈసారి కూడా జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. వరుసగా రెండు టి20 మ్యాచుల్లో సెంచరీలు సాధించి చరిత్ర సృష్టించిన సంజు హ్యాట్రిక్ శతకాలపై కన్నేశాడు. ముచ్చటగా మూడో టి20 శతకంతో అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకోవాలని తహతహలాడుతున్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా సంజు సొంతం. అతను తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే ఆపడం ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు చాలా కష్టంతో కూడుకున్న అంశంగా చెప్పాలి. శాంసన్ ఫామ్‌లో ఉండడం భారత్‌కు అతి పెద్ద ఊరటగా చెప్పాలి. సంజు విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగితే ఈ మ్యాచ్‌లోనూ టీమిండియాకు గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. అయితే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ వైఫల్యం జట్టును కలవరానికి గురి చేస్తోంది. కనీసం ఈ మ్యాచ్‌లోనైనా అభిషేక్ తన బ్యాట్‌కు పని చెప్పాల్సిన అవసరం ఉంది. ఐపిఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో పెను ప్రకంపనలు సృష్టించిన అభిషేక్ టీమిండియాలో అనూహ్యంగా చోటు దక్కింది. అయితే అందివచ్చిన అవకాశాన్ని అతను సద్వినియోగం చేసుకోలేక పోతున్నాడు. రెండో టి20లో మెరుగ్గా ఆడకపోతే ఇబ్బందులు తప్పక పోవచ్చు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా భారీ స్కోరుపై కన్నేశాడు. తొలి టి20లో సూర్యకుమార్ తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. ఈసారి మాత్రం మెరుగైన బ్యాటింగ్‌ను కనబరచాలని భావిస్తున్నాడు. టి20 స్పెషలిస్ట్‌గా పేరున్న సూర్యకుమార్ తన మార్క్ బ్యాటింగ్‌తో చెలరేగితే ప్రత్యర్థి జట్టు బౌలర్లకు కష్టాలు ఖాయం.

**ఇదే మంచి ఛాన్స్..**

మరోవైపు టీమిండియాలో స్థానాన్ని పదిలం చేసుకోవాలని భావిస్తున్న యువ ఆటగాళ్లకు ఇదే మంచి ఛాన్స్‌గా చెప్పాలి. రింకు సింగ్, తిలక్‌వర్మ, అభిషేక్ శర్మ తదితరులు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ సిరీస్‌లో రాణిస్తే రానున్న రోజుల్లో జాతీయ జట్టులో చోటు కాపాడుకునే అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. దీంతో యువ ఆటగాళ్లు ఛాన్స్ వృథా చేసుకోకూడదని జట్టు యాజమాన్యం భావిస్తోంది. ఇదిలావుంటే తొలి టి20లో బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, అర్ష్‌దీప్ తదితరులు మెరుగైన ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో కూడా బౌలర్లపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది.

**పరీక్షలాంటిదే..**

ఇక, ఆతిథ్య సౌతాఫ్రికాకు ఈ మ్యాచ్ పరీక్షలాంటిదేనని చెప్పాలి. యువ ఆటగాళ్లతో కూడిన భారత్‌ను ఓడించాలంటే సఫారీ టీమ్ ఒడ్డి పోరాడక తప్పదు. జట్టును ముందుండి నడిపించాల్సిన బాధ్యత కెప్టెన్ మార్‌క్రమ్‌పై నెలకొంది. ఓపెనర్లు మార్‌క్రమ్, రియాన్ రికెల్టన్‌లు శుభారంభం అందించక తప్పదు. ట్రిస్టన్ స్టబ్స్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్, క్రుగర్, మార్కో జాన్సెన్ తదితరులతో సౌతాఫ్రికా చాలా బలంగా ఉంది. అయితే సమష్టిగా రాణించడంలో విఫలమవుతోంది. ఈ మ్యాచ్‌లో మాత్రం పొరపాట్లకు తావులేకుండా ఆడాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది.

# ఆస్ట్రేలియా 'ఏ' క్లీన్‌స్వీప్



## రెండో టెస్టులోనూ ఇండియా ఓటమి

**మెల్‌బోర్న్:**

ఇండియాఎతో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియాఎ టీమ్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా సిరీస్‌ను 20తో క్లీన్‌స్వీప్ చేసింది. ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో 229 పరుగులకు ఆలౌటైంది. ఒక దశలో 56 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన జట్టును ధ్రువ్ జురెల్, నితీష్ రెడ్డి ఆదుకున్నారు. ఇద్దరు ప్రత్యర్థి జట్టు బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ స్కోరును ముందుకు తీసుకెళ్లారు. ఇద్దరు ఆరో వికెట్‌కు 94 పరుగులు జోడించారు. కీలక ఇన్నింగ్స్ ఆడిన ధ్రువ్ జురెల్ ఐదు ఫోర్లతో 68 పరుగులు చేశాడు. నితీష్ రెడ్డి ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 38 పరుగులు సాధించాడు. ఇక సమన్వయంతో బ్యాటింగ్ చేసిన తనూష్ కొటియన్ 44 పరుగులు చేశాడు. ప్రసిద్ధ్ కృష్ణ (29) కూడా రాణించడంతో ఇండియాఎ రెండో ఇన్నింగ్స్‌లో 77.5 ఓవర్లలో 229 పరుగులకు ఆలౌటైంది.

ప్రత్యర్థి టీమ్ బౌలర్లలో కొరె నాలుగు, వెబ్‌స్టర్ మూడు, మెక్ ఆండ్రూ రెండు వికెట్లను పడగొట్టారు. తర్వాత 169 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియాఎ నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఓపెనర్ మార్కస్ మారి (0), వన్‌డౌన్‌లో వచ్చిన కామెరూన్ బాన్‌క్రాఫ్ట్ (0) ఖాతా తెవరకుండానే పెవిలియన్ చేరాడు. మరో ఓపెనర్, కెప్టెన్ నాథన్ మెక్ స్విని (25) కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలువ లేకపోయాడు. అయితే శామ్ కొంటాస్ 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో అజేయంగా 73 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఒలింగ్ డేవిస్ (21), బియు వెబ్‌స్టర్ 46(నాటౌట్) తమవంతు పాత్ర పోషించారు.

# అర్జున్ జోరు

**చెన్నై:**

చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నీలో (2024) ప్రపంచ రెండో ర్యాంకర్ అర్జున్ ఇరిగేశి జోరు కొనసాగుతోంది. ఈ తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుని 3.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శుక్రవారం నాలుగో రౌండ్లో అమిన్ (ఇరాన్) పై అతను గెలిచాడు. ఇతర గేమ్‌ల్లో మ్యాక్సిమ్‌తో విదిత్, అరోనియన్‌తో అరవింద్ డ్రా చేసుకున్నారు. మరోవైపు ఛాలెంజర్స్ విభాగంలో ప్రణవ్ వరుసగా నాలుగో విజయాన్ని ఖాతాలో వేసుకున్నాడు. అతను వైశాలిని ఓడించాడు. మరో గేమ్‌లో కార్తికేయన్ చేతిలో ద్రోణవల్లి హారిక పరాజయం పాలైంది.



మెండోంకాతో అభిమన్యు, రౌనక్‌తో ప్రాణేశ్ డ్రా చేసుకున్నారు.

# సొంతగడ్డపై ఆఖరి పోరులో టైటాన్స్ ఉత్కంఠ విజయం









- 34–33 తేడాతో టాపర్ పుణెరి పల్టాన్‌కు చెక్
- రాణించిన విజయ్ మాలిక్, పవన్ సెహ్రావత్

**ప్రజానావ, హైదరాబాద్ స్పోర్ట్స్:**

ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్ లో సొంత గడ్డపై తమ చివరి మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ జట్టు విజయంతో ముగించింది. ఉత్కంఠ పోరులో ఆఖరి నిమిషాల్లో విజయ్ మాలిక్ ప్రతిభతో టేబుల్ టాపర్, డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టాన్ చెక్ పెట్టి వరుసగా నాలుగో విజయం సాధించింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా శనివారం రాత్రి జరిగిన లీగ్ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 34-33 తేడాతో పుణెరిని ఓడించింది. టైటాన్స్ జట్టులో విజయ్ 13 పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ పవన్ సెహ్రావత్ 12 పాయింట్లతో మరో సూపర్ టెన్ సాధించాడు. పుణెరి జట్టులో పంకజ్ మోహితే 9 పాయింట్లతో సత్తా చాటాడు. అతనికి తోడు అజిత్ కుమార్ ఆరు, మోహిత్ గోయత్ ఐదు పాయింట్లతో రాణించినా ఫలితం లేకపోయింది.

**ఆధిపత్యం చేతులు మారతూ**

ఆట ఆరంభంలో తెలుగు టైటాన్స్ అదరగొట్టింది. కెప్టెన్ పవన్ సెహ్రావత్ వరుస రెయిడ్ పాయింట్లకు తోడు డిఫెండర్లు కూడా సత్తా చాటారు. తన మూడు రెయిడ్స్ లో పవన్ నాలుగు పాయింట్లు రాబట్టాడు. దాంతో టైటాన్స్ 5-0 ఆధిక్యంతో ఆటను ఆరంభించింది. పుణెరి జట్టులో ఇద్దరు ఆటగాళ్లే మిగిలిపోవడంతో ఆ జట్టు ఆలౌట్ ప్రమాదం ముంగిట నిలిచింది. ఈ దశలో పంకజ్ బోనస్ పాయింట్‌తో పుణెరి ఖాతా తెరిచాడు. పవన్ మరో టచ్ పాయింట్ల రాబట్టగా.. పుణెరి కోర్టులో పంకజ్ ఒక్కడే మిగిలాడు. తీవ్ర ఒత్తిడిలో కూతకు వెళ్లిన పంకజ్ బోనస్, సూపర్ రెయిడ్‌తో మూడు పాయింట్లతో జట్టును ఆదుకున్నాడు. ఆ వెంటనే పవన్‌ను సూపర్ ట్యాకిల్ చేసిన పుణెరి 6-6తో స్కోరు సమం చేసింది. అస్లాం, పంకజ్ చెరో పాయింట్ రాబట్టగా.. కోర్టులో మిగిలిన విజయ్‌ను ట్యాకిల్ చేసిన పుణెరి డిఫెండర్లు తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేశారు. దాంతో పుణెరి 13-9తో ఆధిక్యంలోకి వెళ్లింది. జట్టు మొత్తం కోర్టుపైకి వచ్చిన తర్వాత టైటాన్స్ తిరిగి పుంజుకుంది. పవన్ తన జోరు కొనసాగిస్తూ సూపర్ టెన్ పూర్తి చేసుకున్నాడు. మరో రెయిడర్ విజయ్ మాలిక్ కూడా ఆకట్టుకోగా.. డిఫెన్స్ విభాగం కూడా మెరుగవ్వడంతో పుణెరిని ఆలౌట్ చేసి ప్రతీకారం తీర్చుకున్న తెలుగు జట్టు 20-18తో తిరిగి ఆధిక్యం సాధించింది. కానీ, విరామం ముంగిట పవన్ ప్రత్యర్థి డిఫెండర్లకు దొరికిపోవడంతో తొలి అర్ధభాగం 20-20తో సమంగా ముగిసింది.

**హోరాహోరీ పోరులో టైటాన్స్ పైచేయి**

రెండో అర్ధభాగంలో ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్టు పోరాడాయి. ఇరు జట్లూ చెరో పాయింట్ నెగ్గుతూ ముందుకెళ్లడంతో ఆట సమంగా సాగింది. విరామం తర్వాత పది నిమిషాల్లో చెరో నాలుగు పాయింట్లు మాత్రమే రాబట్టాయి. అటు టైటాన్స్, ఇటు పల్టాన్ ఏ మాత్రం తప్పిదానికి తావివ్వకుండా ఆడే ప్రయత్నం చేశాయి. ఇరు జట్ల డిఫెన్స్ బలంగా ఉండటంతో ఎక్కువగా ఎమ్టీ రెయిడ్స్ వచ్చాయి. టైటాన్స్ ఒక్కో పాయింట్ ఆధిక్యంతో ముందుకెళ్లే ప్రయత్నం చేసినా పుణెరి వెంటనే స్కోరు సమం చేయడంతో ఆట ఉత్కంఠగా సాగింది. అయితే రెండో భాగంలో పవన్ సెహ్రావత్ వేగం తగ్గింది. విజయ్ సూపర్ టెన్ పూర్తి చేసుకున్నా.. టైటాన్స్ కోర్టులో తక్కువ మంది ఉండటంతో ఆతిథ్య జట్టుపై ఒత్తిడి పెరిగింది. ఓ దశలో 31-29తో ఆధిక్యంలో ఉన్న టైటాన్స్ మరో రెండు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా ఆలౌట్ అయింది. దాంతో పుణెరి 33-32తో ఒక పాయింట్ ఆధిక్యంలోకి వచ్చింది. చివరి నిమిషంలో విజయ్ ఒక రెయిడ్ పాయింట్‌తో పాటు అజిత్ కుమార్‌ను ట్యాకిల్ చేయడంతో టైటాన్స్ ఒక్క పాయింట్ తేడాతో ఉత్కంఠ విజయం అందుకుంది.

# ప్రతి జిల్లాలో హెచ్‌సీఏ అకాడమీ అకాడమీ




- అపెక్స్‌లో త్వరలో తుది నిర్ణయం తీసుకుంటాం
- ఉమ్మడి జిల్లాల్లో పనులు ప్రారంభిస్తాం
- ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నీ ఫైనల్‌లో వెల్లడించిన హెచ్‌సీఏ చీఫ్ జగన్‌మోహన్ రావు
- ఈ టోర్నీ విజేతగా ఖమ్మం, రన్నరప్‌గా ఆదిలాబాద్

**ప్రజానావ, సంగారెడ్డి:**

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ 23 ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్లో ఆదిలాబాద్‌పై నెగ్గి ఖమ్మం విజేతగా నిలిచింది. శనివారం సంగారెడ్డిలోని ఎంఎ క్రికెట్ గ్రౌండ్లో జరిగిన ఫైనల్‌ను వీక్షించేందుకు ముఖ్య అతిథిగా హెచ్‌సీఏ అధ్యక్షుడు అరశనపల్లి జగన్ మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి మినహా ఉమ్మడి ఎనిమిది జిల్లాల్లో హెచ్‌సీఏ అకాడమీలను నెలకొల్పేందుకు కసరత్తు చేస్తున్నామని వెల్లడించారు. ఈ విషయమై అపెక్స్‌లో త్వరలోనే తుది నిర్ణయం తీసుకొని పనులు ప్రారంభిస్తామని చెప్పారు. జిల్లాల్లో క్రికెట్‌ను అభివృద్ధి చేసేందుకు తమ కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రతిభావంతులైన గ్రామీణ క్రికెటర్లను వెలుగులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని జగన్‌మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సెక్రెటరీ ఆగంరావు, వరంగల్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్, మెదక్ జిల్లా సెక్రెటరీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ టోర్నీలో విజేతగా నిలిచిన ఖమ్మం, రన్నరప్‌గా నిలిచిన ఆదిలాబాద్ జట్లకు జగన్‌మోహన్ రావు ట్రోఫీలను ప్రదానం చేసి, క్రికెటర్లను అభినందించారు. ఇక, ఈ టోర్నీ ఈనెల 4వ తేదీన ప్రారంభమైంది. హైదరాబాద్, రంగారెడ్డి మినహా ఉమ్మడి 8 జిల్లాల జట్లు ఇందులో పాల్గొన్నాయి.

**స్కోర్లు..**

**ఖమ్మం:** 336 / 6 .. 50 ఓవర్లు , ఆదిలాబాద్ 262
**ఖమ్మం:** టీవీఎస్ నారాయణ తేజ 144(123)
**ఆదిలాబాద్:** వి సుభాష్ చంద్ర బోస్ 111(109)


ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# 'యానిమల్ పార్క్'పై నిర్మాత అప్‌డేట్.. రిలీజ్ ఎప్పుడంటే!

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్ వంగా తెరకెక్కించిన చిత్రం 'యానిమల్'. గతేడాది విడుదలైన ఈ సినిమా భారీ విజయాన్ని సాధించి.. మంచి వసూళ్లను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానున్న సంగతి తెలిసిందే. మొదటిభాగం క్లైమాక్స్‌లో సీక్వెల్ ఉందంటూ వెల్లడించారు దర్శకుడు. అప్పటినుంచి దీనిపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. తాజాగా దీని గురించి నిర్మాత భూషణ్ కుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'సందీప్ వంగా ప్రస్తుతం 'స్పిరిట్'తో బిజీగా ఉన్నారు. అది పూర్తయిన తర్వాత 'యానిమల్ పార్క్' పనులు ప్రారంభిస్తారు. ఆరు నెలల్లో దీని పనులు మొదలుపెట్టే అవకాశం కనిపిస్తుంది. 'స్పిరిట్' పూర్తయిన వెంటనే 'యానిమల్ పార్క్' ఉంటుంది. 2027లో దీని విడుదల చేస్తాం' అని తెలిపారు. మొదటిభాగం కంటే ఇందులో మరిన్ని బలమైన పాత్రలు ఉంటాయని గతంలోనే సందీప్ వంగా తెలిపారు. అలాగే గతంలో వచ్చిన సినిమాల కంటే ఎక్కువ థ్రిల్‌ను పంచడమే 'యానిమల్ పార్క్' లక్ష్యమన్నారు. ఊహించనన్ని యాక్షన్ సన్నివేశాలుంటాయని తెలిపారు. రణ్‌బీర్ కపూర్ పాత్ర మరింత క్రూరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం రణ్‌బీర్ కూడా 'రామాయణ' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది. ఈ చిత్రం తర్వాత 'యానిమల్ పార్క్' తెరకెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే సందీప్ వంగా 'స్పిరిట్' (Spirit) పనుల్లో ఉన్నారు. పోలీస్ డ్రామాగా ఇది రానుంది. ఇటీవలే దీని మ్యూజిక్ సిటింగ్స్ ప్రారంభమయ్యాయి.

# మూడు చిత్రాలు... ప్రభాస్‌తో ఒప్పందం



'కె.జి.ఎఫ్', 'సలార్' తదితర భారీ చిత్రాల్ని నిర్మించిన అగ్ర నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్‌తో ప్రభాస్‌కి మూడు సినిమాల ఒప్పందం కుదిరింది. 'సలార్ 2' తో ఈ ప్రయాణం మొదలవుతోందని నిర్మాణ సంస్థ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రకటించింది. 2026, 2027, 2028... సంవత్సరాల్లో ఆ సినిమాలు రానున్నట్టు సూచించింది. ''ప్రభాస్‌తో కలిసి ప్రయాణం చేస్తుండడం గర్వంగా ఉంది. మూడు చిత్రాలఒప్పంద భాగస్వామ్యం భారతీయ సినిమాని ప్రపంచస్థాయికి తీసుకెళ్లే ఓ వేడుక. మరచిపోలేని సినిమా అనుభవాల్ని పంచడంలో భాగంగా మాకున్న నిబద్ధతని చాటుతూ ప్రయాణం చేయబోతున్నాం'' అని ఆ ప్రకటనలో తెలిపింది నిర్మాణ సంస్థ. ఇప్పటికే ఈ కలయికలో 'సలార్ 1' ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'సలార్ 2'సెట్స్‌పై ఉంది. తదుపరి ప్రభాస్ ప్రశాంత్ వర్మ, ప్రభాస్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో సినిమాల్ని నిర్మించేందుకు ఈ సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసినట్టు సమాచారం.




# రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్' టీజర్ వచ్చేసింది..

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'గేమ్ ఛేంజర్'. కియారా అడ్వాణీ కథానాయిక. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు దీనిని నిర్మిస్తున్నారు. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. భారీ బడ్జెట్ తో రూపుదిద్దుకుంటోన్న ఈ సినిమా జనవరి 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం శనివారం 'గేమ్ ఛేంజర్' టీజర్ విడుదల చేసింది. ప్రభుత్వ అధికారి పాత్రలో రామ్‌చరణ్ నటన, పవర్‌ఫుల్ సంభాషణలు సినీ ప్రియులను ఆకట్టుకునేలా ఉన్నాయి. తమన్ అందించిన మ్యూజిక్ టీజర్‌ను మరింత ఎలివేట్ చేసింది.

# అలాంటి పాత్రలకు దూరంగా ఉంటాను: సమంత

'సిటడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకువచ్చి అందరినీ మరోసారి ఆకట్టుకున్నారు నటి సమంత. సినిమాల్లో మహిళల పాత్రల గురించి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. వారికి తక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు గుర్తింపువచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ''ప్రేక్షకులు అన్ని విషయాలను గమనిస్తారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుంది. నేను ఒక విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత నాపై ఉంటుంది. అందుకే పాత్రలను ఎంచుకునే సమయంలో ఎన్నో విషయాల గురించి ఆలోచించి ఎంపిక చేసుకుంటా. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని భావిస్తున్నా. సినిమాల్లో కూడా రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉంటాను. అలాగే నేను చేసే ప్రకటనల విషయంలోనూ ఆలోచిస్తాను. 'సిటడెల్: హనీ బన్నీ'లో నటించడం నాకు సవాలుగా అనిపించింది. హీరోకు సమానమైన పాత్ర. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేశా. కానీ, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తాయి. ఇలాంటి వాటికోసం నటీమణులు చాలామంది ఎదురుచూస్తున్నారు. నాకు ఎన్నో అవకాశాలు వచ్చినా.. కొన్నింటినే ఎంచుకున్నాను. నాకు వచ్చిన ఆఫర్లకు, నేను చేసిన సినిమాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంది'' అని సమంత చెప్పారు. సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఇందులో సమంత నటనపై సినీ ప్రముఖులు కూడా ప్రశంసలు కురిపించారు.





# నయనతార డాక్యుమెంటరీ ట్రైలర్ రిలీజ్

అగ్ర కథానాయిక నయనతార జీవితంపై 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ ఫిల్మ్ సిద్ధమైన విషయం తెలిసిందే. ఆమె వృత్తి, వ్యక్తిగత జీవితంపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దీనిని రూపొందించింది. తాజాగా దీని ట్రైలర్‌ను నెట్‌ఫ్లిక్స్ విడుదల చేసింది. నవంబర్ 18 నుంచి ఇది స్ట్రీమింగ్ కానున్నట్లు తెలిపింది. ఇందులో ఇండస్ట్రీలోని నటీనటులు నయనతార గురించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆమె లేడీ సూపర్ స్టార్ అని రానా అన్నారు. నయనతార తన వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొందని నాగార్జున చెప్పారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 882/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2523, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657